అక్టోబర్ 17, 2005

ఆర్‌బిఐ/2005-06/181

డిపిఎస్‌స్ (సిఓ) నెం. 590/01.01/2005

ఇసిఎస్‌లలో పాల్గొనే అన్ని బ్యాంకుల ఛైర్మన్ / సిఇఓలకు

ఆర్యా,

**ఎలక్ట్రానిక్ క్లియరింగ్ సేవలు (ఎక్లిసే/ఇసిఎస్)**

ప్రభుత్వ విభాగాలు, కార్పొరేట్ సంస్థలు మొ॥ వివిధ ఉపయోగదార్లు జీతం, పింఛను, డివిడెండ్లు, వడ్డీ మొ॥ పునరావృత చెల్లింపులకొరకు **ఎక్లిసే**లను అధికంగా వినియోగించుకొంటున్న విషయం తెలిసిందే.

**2. ఎక్లిసేలు** ఉపయోగించుకొనేవారికి, వినియోగదార్లకు ఉపయోగపడుతున్నా వీటిల్లో ఎన్నో ఫిర్యాదులు తలెత్తుతున్నాయి. ప్రధానంగా బ్యాంకులు పాస్ పుస్తకంలో/ఖాతా స్టేట్‌మెంట్లలో అందిస్తున్న వివరాలు, **ఎక్లిసే** ఎంట్రీలు పూర్తిగా ఉండటం లేదు. కొన్ని వివరాలు లోపిస్తున్నాయి. వినియోగదారులు చేసిన లావాదేవీల సమన్వయం (రికన్సిలియేషన్) కష్టమవుతోంది. ప్రజాసేవల ఆచరణ ఆడిట్ విధానాల సంఘం **(ప్రసేఆఆవిఏ-సిపిపిఎపిఎస్)** (తారాపూరే కమిటి) స్టేట్‌మెంట్లలో పూర్తి వివరాలుండాలని నొక్కి చెప్పింది.

3. ఎక్లిసేనివేదికలో (పేపర్‌మీద, ఎలక్ట్రానిక్‌గాను) ఉపయోగించిన వారిపేరు లఘురూపంలో చిన్నగా పేర్కొని బ్యాంకులకు అందిస్తే ఖాతా స్టేట్‌మెంట్లకు సదుపాయం కలుగుతుంది. ఈ లఘురూపాన్ని సముచితంగా గ్రహించి ఉపయోగించాలి.

4. పై విషయాలను దృష్టిలో ఉంచుకొని తగిన సూచనలందించి మీ బ్యాంకు శాఖలలో వినియోగదారులకు వారి పాసుపుస్తకాలలో/ఖాతా స్టేట్‌మెంట్లలో **ఎక్లిసే** జమలను సూచించాలి. ఈ విషయం సులభీకరించేందుకు సముచిత సాంకేతిక విధానాలను అనుసరించాలి.

5. పంపేవారి/చెల్లింపు వివరాలను గ్రహించేందుకు వాటి ద్వారా ఇఎఫ్‌టి, ఎస్‌ఇఎఫ్‌టి, ఆర్‌టిజిఎస్ మొ॥ ఇతర ఎలక్ట్రానిక్ చెల్లింపులను కూడా చూపేందుకు పైన సూచించిన విధానాన్నే అనుసరించాలి.

మీ విధేయుడు

(కాజా సుధాకర్)

జనరల్ మేనేజర్